## 7న దత్తాత్రేయ కళశ, గోపుర స్థాపన

**అగళి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** ఈ నెల 7వ తేదీన మండల కేంద్రమైన అగళజలో నూతనంగా దత్తాత్రేయ స్వామి కళిశ స్థాపనతోపాటు గోపురాన్ని ప్రారంభించనున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. 7వ తేది నవగ్రహ పూజ, మృత్యుంజయ హోమం, వాస్తు హోమంతోపాటు పంచామృతాభిషకంతోపాటు మహా మంగళహారతితోపాటు ఈ కార్యక్రమానికి హాజరైన భక్తాదులకు ప్రసాదాన్ని వితరణ చేస్తారని ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలి

**అగళి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆలూడి గ్రామంలో మహిళలపై జరుగుతున్న పక్షోత్స వంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ అసిస్టెంట్‌సుందరయ్య మాట్లాడుతూ.. రోజురోజుకుమహిళలపై హింస, దౌర్జన్యాలు పెరుగుతున్నాయని వాఇని అరికట్టడానికి అందరూ సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనీ ఉందన్నారు. మహిళలు నిర్భయంగా తిరగాలంటే సమైక్యత ఎతో అవసరమని, మహిళలు స్వేచ్ఛగా అన్ని రంగాల్లో ఉంటే కుటుంబమైనా, గ్రామమైనా, రాష్ట్రమైనా, దేశమైనా అభివృద్ధి చెందుతుందని, ఆ దిశగామనం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## మిరప పంటకు జరిగిన నష్టానికి పరిహారం అందించండి

**- సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నీటి లీకేజీ, గట్లు తెగిపోకుండా అరికట్టండి**
**- స్పందన కార్యక్రమంలో విన్నవించిన మహిళా రైతు టి.నాగలక్ష్మి**



నింబగల్లువద్ద సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ లీకేజీ నీటితో దెబ్బతిన్న మిరప పంట

**ఉరవకొండ, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** నింబగల్లు సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నీటి లీకేజీ కారణంగా పక్కనే సాగులోవున్న 2 ఎకరాల మిరప చేను పూర్తిగా దెబ్బతిని 1.5 లక్షల రూపాయల పెట్టుబడితోపాటు దిగుబడిని కోల్పోవాల్సి వచ్చిందని తనకు పరిహారం అందించాలని కోరుతూ బాధిత మహిళా రైతు టి.నాగలక్ష్మి సోమవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో విన్నవించారు. ఆమె మాట్లాడుతూ రేణుమాకులపల్లి రెవిన్యూ గ్రామానికి సంబంధించి సర్వే నంబర్ 115-ఎలో తాను 3 ఎకరాల్లో మిరప సాగు చేశానని అయితే ఈ ఏడాది పూర్తి స్థాయిలో సమ్మర్ స్టోరేజీ ట్యాంకును నింపడం ద్వారా నీటి లీకేజీ ఏర్పడి 2 ఎకరాల్లో పంటను దెబ్బతీసిందన్నారు. ప్రస్తుతం సమ్మర్ స్టోరేజీ ట్యాంకు గట్లు పెద్దఎత్తున నెర్రలు చీలిపోయాయని జరుగరానిది జరిగి ట్యాంకు గట్లు తెగిపోతే ఆస్తి, ప్రాణ నష్టం సంభవించే అవకాశాలు అధికంగా ఉన్నాయన్నారు. ఈ విషయాన్ని నెల రోజులుగా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు విన్నవిస్తున్నా స్పందన లేదన్నారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకుకు పూర్తి మరమ్మతులు జరిగేంతవరకు నీటిని నింపకుండా చర్యలు తీసుకోవడంతోపాటు పంటనష్టానికి పరిహారం అందించాలన్నారు.

**స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయండి :** పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల ముందు ప్రధాన రహదారిలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరుతూపాఠశాల ఇంచార్జ్‌హెచ్‌ఎంవీరన్న సోమవారం స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందించారు. స్పీడ్ బ్రేకర్లు లేని కారణంగా వేగంగా వాహనాల రాకపోకలు సాగడంవల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఆర్‌అండ్‌బీ అధికారులు వెంటనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయించాలని కోరారు.

## అయ్యప్ప మండల పూజకు పెయ్యాల భారీ వితరణ

**గోరంట్ల, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** గోరంట్ల తామర ఒడ్డున శ్రీఅయ్యప్పస్వామి సన్నిదానంలో శ్రీఅయ్యప్పస్వామి దేవాలయం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 15 గురువారం జరగనున్న శ్రీఅయ్యప్పస్వామి మండల పూజలకు మండలంలోని నార్శింపల్లి మాజీ సర్పంచు పెయ్యాల వెంకటశివారెడ్డి లక్ష 16 వేల రూపాయల రూపాయల నగదును సోమవారం అయ్యప్ప సన్నిదానంలో గురుస్వాములు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు అందచేశారు. గత 5ఏళ్లుగా మండల పూజకు ఇదే మొత్తం అందచేస్తున్న పెయ్యాల వెంకటశివారెడ్డిని వారు ఘనంగా సన్మానిస్తూ అదేవిధంగా శ్రీఅయ్యప్పస్వామి ఎల్లవేళలా ఆ కుటుంబానికి ఆశీస్సులు అందించాలని ఆకాంక్షించారు. పెయ్యాల వెంకటశివారెడ్డి మాట్లాడుతూ అందరూ సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో వుండాలని స్వామివారిని ప్రార్ధిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ మొత్తాన్ని మండల పూజ కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న అన్నదాన కార్యక్రమానికి వినియోగించాలని కోరారు.



విరాళం అందచేస్తున్న దృశ్యం

## అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమం

**- హాజరైన మాజీ ఎంపి నిమ్మల, తేదేపా రాష్ట్ర కార్యదర్శి సవితమ్మ**



అయ్యప్పలకు భోజనం వడ్డిస్తున్న సవితమ్మ

**గోరంట్ల, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** పట్టణంలోని తామర ఒడ్డున వెలసిన అయ్యప్ప సన్నిదానంలో టిడిపి నాయకుడు ఎల్ఎన్ నారాయణస్వామి సోమవారం 500 మంది అయ్యప్పస్వాములకు భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సవితమ్మ హాజరై అయ్యప్పస్వామి దేవాలయంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం భోజనం కార్యక్రమాన్ని ప్రారంభించి అయ్యప్పస్వాములకు అన్నప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రమౌళి, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, గుట్టురు మాజీ సర్పంచు సూర్యనారాయణ, అడదాకులపల్లి మాజీ సర్పంచు ప్రసాద్, త్రివేంద్రనాయుడు, పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథరెడ్డి, సుబ్రమణ్యం, నిమ్మల శ్రీధర్, హేమసుందర్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, మాజీ డీలర్ రామ్మోహన్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామచంద్రయాదవ్ ఇంటిపై దాడి అమానుషం

**-జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు లక్ష్మినరసప్ప**



సమావేశంలో మాట్లాడుతున్న యాదవ సంఘంనాయకులు

**పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 05, ప్రభాతవార్త :** చిత్తూరు జిల్లా పుంగనూరులో పారిశ్రామిక వేత్త, సంఘ సేవకుడు రామచంద్ర యాదవ్ ఇంటిపై వైసిపి నాయకులు దాడి చేయడాన్ని ఆ సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. సోమవారం పట్టణంలో ఆ సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు లక్ష్మినరసప్ప యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైకోర్టు అనుమతితో రైతు సమస్యలపై బహిరంగ సభ ఏర్పాటు చేసిన రామచంద్ర యాదవ్‌ను సభ నిర్వహించకుండా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అడ్డుకోవడమే గాకఅతని ఇంటిపై దాడి చేసి ఆస్తి నష్టం కలిగించారన్నారు. పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించారని, ప్రజా స్వామ్యంలో ఇంత క్రూరంగా ప్రవర్తించిన అల్లరిమూకలపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సంఘటన రాష్ట్రంలో 90 లక్షల యాదవుల మనోభావాలను దెబ్బతీసిందని, రైతు సమస్యలపై సభ పెడితే నేరమా? అంటూ ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా నాయకులు వరప్రసాద్ యాదవ్, దయ్యాల ఉమాపతి యాదవ్, సాయినాథ్ యాదవ్, రాజశేఖర్ యాదవ్, పాలడైరీ వెంకటేష్ యాదవ్, సాయిప్రసాద్ యాదవ్, ఓడిసి, గోరంట్ల మండలాల నాయకులు, సురేస్ యాదవ్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ప్రిన్సిపాల్ ఎన్.నరసింహం ఔదార్యం..!

- కదలలేని స్థితిలోవున్న పి.తేజేష్‌బాబుకు రూ.20వేల ఆర్థిక సాయం



చెక్కు అందిస్తున్న విశ్రాంత ప్రిన్సిపాల్ ఎన్.నరసింహం

**వార్త ప్రభావం**

**ఉరవకొండ, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** అరుదైన కండరాల వ్యాధిలో బాధపడుతూ పడుకున్న చోటికే పరిమితమైన ఉరవకొండ పట్టణానికి చెందిన దివ్యాంగుడు పెద్దకోట్ల తేజేష్‌బాబుకు ఎస్.కె.ప్రభుత్వ జూనియర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ ఎన్.నరసింహం, ఎన్.లలిత దంపతులు వైద్య ఖర్చుల నిమిత్తం 20వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. గతనెల 21వ తేదీన 'వార్త'లో బీకాం కంప్యూటర్స్ పూర్తి చేసిన పి.తేజేష్‌బాబు దీన గాథ గురించి "సాయం అందించండి ప్లీజ్..!" అన్న శీర్షికన ప్రత్యేక కథనం వెలువడటంతో వారు స్పందించారు. హైదరాబాద్‌లో ఉంటున్న విశ్రాంత ప్రిన్సిపాల్ ఎన్.నరసింహం సోమవారం ఉరవకొండకు చేరుకొని స్థానిక శ్రీ చౌడేశ్వరి కాలనీలోని పి.తేజేష్‌బాబు ఇంటికి వెళ్లి పరామర్శించి 20వేల రూపాయల ఆర్థిక సాయం చెక్కును తల్లి పెద్దకోట్ల నాగలక్ష్మి సమక్షంలో యువకుడికి అందించి ఆసుపత్రికి తీసుకెళ్లి మెరుగైన వైద్యం చేయించాలని సూచించారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రిన్సిపాల్ ఎన్.నరసింహం 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ 'వార్త' దినపత్రికలో పి.తేజేష్‌బాబు గురించి వచ్చిన కథనం తనను కదిలించిందన్నారు. తాను ఉరవకొండలో 2010-17 మధ్య కాలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా పనిచేసే సమయంలో పి.తేజేష్‌బాబు తనవద్ద ఇంటర్ సీఈసీ చదవివాడని మంచి తెలివైన విద్యార్థికి ఇలాంటి పరిస్థితి వచ్చిందని తెలుసుకొని సాయం చేయాలని ఆనాడే నిర్ణయించుకున్నానన్నారు. స్వయంగా కలిసి సాయం అందించాలని ఇక్కడికి వచ్చినట్లు ఆయన వివరించారు.

## యువజనోత్సవాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**- రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు**



ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ సిబ్బంది

**ఉరవకొండ, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం-యువజన సర్వీసుశాఖ ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో జరిగిన జిల్లా యువజనోత్సవాలు-2022లో ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారని కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ తెలిపారు. జాతీయ సేవా పథకం విద్యార్థులు సాంస్కృతిక అంశాలైన జానపదనృత్యం, జానపద గేయ నాటకంలో మొదటి బహుమతి, శాస్త్రీయ గానంలో ద్వితీయ బహుమతి పొందారన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్‌తోపాటు వైస్ ప్రిన్సిపాల్ ఎన్.కె.అరుణజ్యోతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా॥బి.వెంకటరాముడు, ఎన్.ఎ.అల్తాఫ్, అధ్యాపకులు అభినందించారు.

## బిసిమహా సభను విజయవంతం చేయండి

**- జడ్పీటిసి భూతరాజు, రంగస్వామి**



మాట్లాడుతున్న జడ్పిటిసి భూతరాజు, రంగస్వామి

**గుండిబండ, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** ఈ నెల 7వ తేదిన విజయవాడలో జరిగే బిసి మహాసభను విజయవంతం చేయాలని జడ్పిటిసి భూతరాజు, సింగిల్ విండో అధ్యక్షులు చంద్రశేఖర్, సర్పంచు రంగస్వామి, జగదాంబ క్రిష్ణప్ప, వైకాపా బిసి సామాజిక సభ్యులను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా బిసిల కోసం ఈ మహాసభను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని బిసి సామాజిక వర్గానికి చెందిన వార్డ్ మెంబర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు వివిధ బిసి కార్పొరేషన్ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం



జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

**గుత్తి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** ప్రభుత్వం మద్యం దుకాణాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి వేతనాలు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం సిఎం జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి సిబ్బంది పాలాభిషేకం చేశారు. సేల్స్‌మెన్లకు 13 వేల నుండి, సూపర్‌వైజర్లకు 15 వేల నుండి 18500 రూపాయలకు పెంచుతూ ఈ మేరకు వారి ఖాతాల్లో నగదు జమచేయడం జరిగింది. దీంతో వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశులు, మల్లికార్జున, పురుషోత్తం, రాజేష్, విజయ్, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## సీమగర్జనకు తరలివెళ్లిన వైకాపా నేతలు



వైకాపా క్యార్యకర్తలు తరలివెళుతున్న దృశ్యం

**గుత్తి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రాయలసీమ గర్జనకు సోమవారం వైకాపా ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్లారు. కర్నూల్‌ను న్యాయరాజధానిగా చేయాలంటూ వారు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్‌కుమార్‌యాదవ్, మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, జిల్లా నాయకులు గురుప్రసాద్‌యాదవ్, సుభాష్‌రెడ్డి, మల్లయ్యయాదవ్, రమేష్‌రెడ్డి, కౌన్సిలర్లు వాల్మీకి శివ, ఫారుక్, నజీర్, వరదరాజులు, సర్పంచు రమేష్‌నాయుడు, పోలింగ్‌బూత్ కన్వీనర్ రంగస్వామి, పాల్గొన్నారు.

## వైకుంఠ రథానికి విరాళం అందచేసిన మాజీ ఎంపిపి, జెడ్‌పిటిసి రేణుకాదేవి

**గోరంట్ల, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** మండల ప్రజలు ఎవరైనా మృతి చెందితే వారిని స్మశానవాటికకు తీసుకెళ్లేందుకు అనుకూలంగా వుండాలన్న ఉద్దేశ్యంతో గోరంట్ల మేజర్ పంచాయతీ సర్పంచు సరోజానాగేనాయక్, పంచాయతీ కార్యదర్శి సతీష్‌కుమార్‌లు వైకుంఠ రథం కొనుగోలు చేయడానికి విరాళాలు అందచేయాలని ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, ఉద్యోగులను కోరగా తమవంతు సాయంగా సోమవారం మాజీ ఎంపిపి, జెడ్‌పిటిసి రేణుకాదేవి శంకరనారాయణ దంపతులు కార్యదర్శి సతీష్‌కుమార్‌కు 50 వేల రూపాయల చెక్కును అందచేశారు.

## జగన్‌రెడ్డి పాలనలో ఇదేం ఖర్మ బిసిలకు

**- అణచివేతే లక్ష్యంగా పాలన**



తహాశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**పెనుకొండ, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** జగన్‌రెడ్డి పాలనలో ఇదేం ఖర్మ బిసిలకు అని బిసిలను అణగదొక్కడవే లక్ష్యంగా జగన్‌రెడ్డి పాలన చేస్తున్నాడని మండల తెలుగు దేశం పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో విమర్శించారు. సోమవారం తెలుగు దేశ ంపార్టీ పెనుకొండ మండల నగర పంచాయితీ ఆధ్వర్యంలో వెనుకబడిన తరగతులకు (బిసి) మూడున్నరేళ్లుగా జరుగుతున్న అన్యాయం గురించి వివరించి తహాశీల్దారు స్వర్ణలతకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర జనాభాలో 50 శాతంపైగా జనాభా ఉన్న వెనుకబడిన తరగతుల వారికి తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. చేతి వృత్తులు, కులవృత్తులు చేసుకుంటూ జీవనం పొందే బిసిల అభివృద్ధి, పురోభివృద్ధి మృగ్యమైందన్నారు. బిసిలు హక్కుగా పొందాల్సిన సబ్ ప్లాన్ నిధుల నుంచి, స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల వరకు ప్రతి అంశంలో నిరాదరణకు, దగాకు గురవుతున్నారన్నారు. రాష్ట్రప్రభుత్వ చర్యలకారణంగా ఆర్థిక, సామాజిక, రాజకీయంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 56 కార్పోరేషన్లు ఏర్పాటుచేసినా ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని ఆరోపించారు. కార్పోరేషన్, సబ్‌ప్లాన్ నిధుల్ని మళ్లించి బిసిలకు అన్యాయం చేశారని మండి పడ్డారు. జీఓ నెంబర్ 217 రద్దుచేసి, బిసిలకు చిన్న, మధ్య తరగతి పరిశ్రమల ఏర్పాటుకు అందించే రాయితీలను పునరుద్దరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతినిధి హుజురుల్లాఖాన్; టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి చిన్న వెంకటరాముడు, జిల్లా సాధికార యాదవ అధ్యక్షులు కేశవయ్య, మండల కన్వీనర్‌సిద్దయ్య, పట్టణ అధ్యక్షులు రవిశంకర్, మాజీ సర్పంచి అశ్వర్థనారాయణ,జిల్లా టీడీపీ కార్యాలయ కార్యదర్శి సాయిప్రసాద్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు రామలింగ, పట్టణ మహిళా అధ్యక్షురాలుగా గాయత్రి, మండల రైతు అధ్యక్షులు పోతిరెడ్డి, బాబుల్‌రెడ్డి, షమున్, ఈడిగ లక్ష్మినారాయణ (లచ్చి), చెరువుగేరి ప్రసాద్, రమేష్‌నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**పెనుకొండ, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి మద్యం దుకాణాల సూపర్‌వైజర్లు సేల్స్ మెన్లు సోమవారం పాలాభిషేకం చేశారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న సూపర్‌వైజర్లు, సేల్స్‌మాన్‌ల జీతభతాయలు రూ.4వేలు పెంచినందుకు కృతజ్ఞతగా ఈ కార్యక్రమం నిర్వహించారు. పెనుకొండ, సోమందేపల్లి, రొద్దం మండలాలలో ఉన్న మద్యం దుకాణాలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఈ కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, దిలీప్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, బాబుప్రసాద్, చెన్నారెడ్డి, మంజు, రామకృష్ణ, చెన్నారెడ్డి, దివాకర్, ఆది, మనోజ్‌కుమార్, వెంకటేష్, అంజి, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రిచిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

## నేడు హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవం

**పుట్టపర్తి,డిసెంబర్ 05, ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రంలోని సిరసాని హిల్స్ పరేడ్ మైదానంలో మంగళవారం ఉదయం 10:20 గంటలకు హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా పోలీస్‌కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. ఈ కార్యక్రమానికి శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి రాహుల్‌దేవ్ సింగ్ ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నట్లు వారు తెలియజేశారు.

## మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**పుట్టపర్తి, డిసెంబర్ 05, ప్రభాతవార్త**



కానిస్టేబుల్ సతిమణి లలితకు చెక్ అందిస్తున్న ఎస్పి రాహుల్‌దేవ్ సింగ్

శ్రీసత్యసాయి జిల్లా తాడిమర్రి పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వర్తిస్తూ అనారోగ్యం కారణంగా మృతి చెందిన కానిస్టేబుల్ వై.నాగరాజు పిసి -1545 కుటుంబానికి జిల్లా ఎస్పి రాహుల్‌దేవ్ సింగ్ సోమవారం పోలీస్ కార్యాలయం నందు ఆర్థిక సహాయం అందించారు. ఈ మేరకు రూ.75 వేల చెక్‌ను మృతి చెందిన కానిస్టేబుల్ సతీమణి వై.లలితకు అందజేశారు. పోలీస్ శాఖ నుండి రావాల్సిన మిగిలిన మొత్తాన్ని కూడా త్వరలోనే వారి కుటుంబానికి అందజేయడం జరుగుతుందని ఎస్పి తెలియజేశారు.

## బిసి కార్పొరేషన్‌కు నిధుల విడుదలలో జాప్యం ఎందులకు...

బిసిల పట్ల వైకాపా శ్రేణుల కపటప్రేమ... చేసిన మేలు బహిరంగ పర్చండి...- టిడిపి శ్రేణులు



రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న టిడిపి శ్రేణులు,

**గుంతకల్లు, డిసెంబర్ 05 ప్రభాతవార్త :** బిసి కార్పొరేషన్‌కు నిధుల విడుదల కేటాయింపులో జాప్యం ఎందులకు అని, రాష్ట్రంలో బిసిల పట్ల కపటప్రేమగా వైకాపా శ్రేణులు వ్యవహరిస్తూ ద్రోహం చేస్తున్నారని, వారి ప్రభుత్వంలో మేలు చేసిన వివరాలను బహిరంగ పర్చాలని గుంతకల్లు టిడిపి శ్రేణులు డిమాండ్ చేశారు. టిడిపి రాష్ట్ర కమిటీ ఉత్తర్వులతో మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద వారు ధర్నా చేపట్టి తహశీల్దార్ బి.రాముకు వినతిపత్రంను అందచేశారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి శ్రేణులు మాట్లాడుతూ రాష్ట్రప్రజలను ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నాడు ఒక్క అవకాశమంటూ మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తీరు పట్ల ప్రజలు గుర్తించారన్న సత్యాన్ని వైకాపా శ్రేణులు గుర్తించాలన్నారు. ప్రస్తుతం ప్రజలు ఈసడించుకునే స్థితికి వైకాపా ప్రభుత్వ పాలకుల తీరుండటాన్ని విస్మరించరాదన్నారు. ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం బిసిలకు పెద్దగా మేలు చేశామని వ్యాఖ్యలు చేస్తున్న తీరు శోచనీయమన్నారు. బిసిలతో పాటు వివిధ వర్గాల పట్ల మోసపూరిత వాగ్దానాలు చేస్తూ కాలయాపన సాగించడమే లక్ష్యంగా ఉన్న వైకాపా పాలకుల తీరుందని, బిసిల పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణం బిసి కార్పొరేషన్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏదో పెద్దగా చేశామని బిసిల గర్జన కార్యక్రమం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తూ పిలుపునిస్తున్న వైకాపా తీరు హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో వైకాపా శ్రేణులు వారి పరిపాలనలో చిత్తశుద్ధి ఉందని ప్రజలు తమ పాలనలో సంక్షేమాలతో జీవనాలు ఉంటున్నాయన్న భ్రమ పడుతున్న తీరు భాధాకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్‌నాయుడు, తలారి మస్తానప్ప, పాలమల్లికార్జున, ఆటోఖాజా, కేశప్ప, లక్ష్మినారాయణ, ఫ్రూట్‌మస్తాన్, హనుమంతు, ఆకులశీన, జింకల జగన్నాథ్, షేక్ ఫజ్లు రెహమాన్ తదితరులతో పాటు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేత్రానందకరంగా కసాపురంలో శ్రీ హనుమద్ వ్రతం...

శ్రీవారి ఉత్సవమూర్తికి ఇరుముడి ద్రవ్యములతో తిరుమంజన స్నపన సేవ...
- భక్తాదులకు శ్రీవారి ఉచిత దర్శనం ఏర్పాట్లు...
- వందల సంఖ్యలో దీక్షాపరులు, భక్తాదులు...



హనుమద్ వ్రతం కార్యక్రమం దృశ్యం

**గుంతకల్లు, డిసెంబర్ 05 ప్రభాతవార్త :** రాయలసీమ లోనే పవిత్ర పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థాన ఆలయంలో ప్రతియేటా మార్గశిర మాసంలో అత్యంత వైభవంగా నిర్వహించే శ్రీహనుమద్



శ్రీవారి ఉత్సవమూర్తికి తిరుమంజన స్నపన సేవ.



దేవస్థాన ప్రాంగణంలో శ్రీవారి ప్రాకారోత్సవ దృశ్యం.

వ్రతం మహోత్సవం ప్రభుత్వ, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారుల ఉత్తర్వుల ఆదేశాల నిభంధనల ఆచరణలో ఆలయ అధికారులు విధులను నిర్వహించగా శ్రీవారి దర్శనంలో భక్తాదులు హాజరై తమతమ మొక్కుబడులను తీర్చుకోవడం ఆనవాయితీ. సోమవారం ఉదయం యధాప్రకారం శ్రీవారి మూలవరులకు విశేషంగా అభిషేకాల నిర్వహణతో ప్రత్యేక అలంకరణగా వజ్ర కిరీట స్వర్ణ కవచధారణతో వైధికంగా పూజలను నిర్వహించారు. ఈక్రమంలోనే శ్రీ హనుమద్‌వ్రతం సందర్భంగా దక్షిణాది రాష్ట్రాల్లో ఉన్న శ్రీస్వామి వారి భక్తులు పవిత్ర మాలాధారణలతో మండలం, అర్ధమండలం పాటు దీక్షలు చేపట్టి ఇరుముడులతో హనుమద్‌వ్రతం ముందురోజు ఆలయంకు చేరుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా ఆదివారం ఉదయం వివిధ ప్రాంతాల నుండి ఇరుముడులతో వచ్చిన భక్తులు పట్టణంలోని హనుమాన్ సర్కిల్ నుండి కసాపురం ఆలయం (5 కి.మీ.) వరకు పాదయాత్రగా తిరు ఉత్సవం శోభాయాత్ర సాగించి ఆలయంకు చేరుకోగా వారికి ఆలయ అధికారులు సాంప్రదాయపద్ధతిన వారి ఇరుముడుల స్వీకరణతో హోమ ప్రజ్వలన కార్యక్రమంను నిర్వహించారు. ఈక్రమంలో ఆలయ అధికారుల పర్యవేక్షణలో ఆలయ వేదపండితులు, అర్చకబృందం సంయుక్తంగా దేవస్థానం ప్రాంగణంలోని పవమాన మండపంలో విశేష పుష్పాలంకరణతో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై శ్రీ ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహం ఏర్పాటుతో దీక్షాపరుల ఇరుముడుల ద్రవ్యములచే వైభవంగా తిరుమంజన స్నపనము (అభిషేకం) అనంతరం విశేష పూజలతో శ్రీహనుమద్‌వ్రతమును శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేదపండితుల నేతృత్వంలో పూజలు జరుగుతున్నంతసేపు వివిధ ప్రాంతాల నుండి వందల సంఖ్యలో తరలివచ్చిన దీక్షాపరులతో పాటు సాధారణ భక్తులచే శ్రీఆంజనేయ నామస్మరణ జయజయధ్వనాలతో ఓవైపు మార్మోగిన తీరుండగా, మరోవైపు ఇష్టారాజ్యంగా పలువురు మాలదారులు శ్రీవారి వ్రతం పట్ల అలసత్వం తీరుగా దేవస్థానం పరిసర ప్రాంతాలలో అటు ఇటు పచార్లుగా సంచరిస్తున్న తీరు పట్ల స్థానికంగా పలువురు బహిరంగంగా విమర్శలు చేయడం కొసమెరుపు. కాగా హనుమద్ వ్రతంలో భాగంగా అభిషేకాల అనంతరం ఆలయ అధికార సిబ్బందిచే శ్రీవారి ప్రసాదంగా మాలదారులకు, భక్తాదులకు కంకణాలు, తీర్థ ప్రసాదాలతో పాటు పవిత్రమైన అభిషేకం నెయ్యిను వితరణ చేశారు. ఈక్రమంలోనే భక్తాదులకు ఉదయం,మధ్యాహ్నం,రాత్రి అల్పాహారం,భోజన ప్రసాద వినియోగంకు, ఉచిత వసతి కల్పనకు, శ్రీవారి దర్శన ఏర్పాట్లకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించడంలో ఆలయ అధికారుల బృందం తమ విధుల నిర్వహణలో సఫలీకృతమయ్యారు. అలాగే సాయంత్రం ఆలయంలో శ్రీవారి ఉత్సవమూర్తిని ఒంటె వాహనంపై ఉపస్థితింప చేసి ప్రత్యేక పూజలతో దేవస్థాన ప్రాంగణంలో ప్రాకారోత్సవంను ఘనంగా నిర్వహించారు.

## రీ సర్వే డిప్యూటీ తహశీల్దారుగా షేక్‌షావలి



రీ సర్వే డిప్యూటీ తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరిస్తున్న దృశ్యం

**గుమ్మఘట్ట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** మండలం రీ సర్వే డిప్యూటీ తహశీల్దారుగా సోమవారం పిషేక్‌షావలి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఈయన గుంతకల్లులోని ఆర్ఐగా పనిచేస్తూ బదిలీపై రీ సర్వే డిప్యూటీ తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మాట్లాడుతూ.. రైతుల భూ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చే స్తామని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా కార్యాలయంలో తమను కలవాలని తెలిపారు. గుమ్మఘట్ట మండల రెవెన్యూ సిబ్బంది స్వాగతించారు.

## ప్రజల కోసం ప్రత్యేక పూజలు చేసిన సర్పంచు కవితమ్మ

**- ఆంజినేయ స్వామి రథోత్సవంలో భక్తుల సందడి**



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**గుమ్మఘట్ట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** కలుగోడు గ్రామ ప్రజలు బాగుండాలని సోమవారం కలుగోడు గ్రామంలో కార్తీక్ రథోత్సవంలో పాల్గొని ఆంజినేయ స్వామికి జడ్పిటిసి మహేష్, ఎంపిపి భవాని సర్పంచు కవితమ్మ, ఎంపిటిసి ఓబుళ కాంతమ్మ మాజీ జడ్పిటిసి వన్నప్ప, డీలర్ల సంఘ ఉపాధ్యక్షులు గోవిందప్ప ప్రజలు సుఖ సంతోషంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం రథోత్సవంలో పాల్గొని రథాన్ని లాగారు. భక్తులతో కిటకిటలాడుతూ సంతోషంగా బందువులు మధ్య కలుగోడు గ్రామంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అనేకులు దేవాలయంకు వచ్చి భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించి గ్రామ క్షేత్రం కోసం పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తన ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.

## డి.ఇ.ఎల్.ఇ.డి 4వ సెమిష్టర్ పరీక్షలకు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోండి

**కొత్తచెరువు, డిసెంబర్ 05, ప్రభాతవార్త**

ఈ నెల 12వ తేది నుండి 15వ తేది వరకు ఉదయం 09:00 గంటల నుండి 11:30 గంటల వరకు జరగబోయే డి.ఇ.ఎల్.ఇ.డి 04వ సెమిష్టర్ పరీక్షల హాల్‌టికెట్లను 03వ తేది నుండి ఆన్‌లైన్‌లో https://www.bse.ap.gov.in/ వెబ్‌సైట్‌నందు హాల్‌టికెట్లను ఉంచడం జరిగిందని ఇన్‌చార్జ్ డిఇఓ యు.మీనాక్షి ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున విద్యార్థులు పైన తెలుపబడిన వెబ్‌సైట్ ద్వాఆర తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, శ్రీసత్యసాయి జిల్లాలో ఒక పరీక్షా కేంద్రంను కేటాయించడం జరిగిందన్నారు. కావున విద్యార్థులు పరీక్ష కేంద్రంనకు నిర్ణీత సమయం కంటే ఒక గంట ముందే చేరుకోవాలని ఆమె కోరారు.

06ATP27_06ATP27.qxd 05-12-2022 PM 10:08 Page 1



## జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

### ఎంఎల్‌ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



జాబ్‌మేళా పోస్టర్లను విడుదల చేస్తున్న ఎంఎల్‌ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

**బత్తలపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** ధర్మవరంలో ఈ నెల 9న నిర్వహించే జాబ్ మేళాను ప్రతి నిరుద్యోగి సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్‌ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆయన బత్తలపల్లిలో శ్రీసత్యసాయి జిల్లా స్కిల్ డెవలప్‌మెంటు అధికారి ఖయ్యూం, ప్లేస్‌మెంటు ఎక్జిక్యూటివ్ తేజ్‌వరుణ్‌రెడ్డిలతో కలసి స్కిల్‌డెవలప్‌మెంటు ఆధ్వర్యంలో జాబ్‌మేళా పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 9న ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 16కంపెనీలు జాబ్‌మేళాను నిర్వహిస్తున్నాయన్నారు. పదవతరగతి ఆపైన చదివిన వారు జాబ్‌మేళాలో పాల్గొనవచ్చునన్నారు. జాబ్‌మేళా విషయాన్ని అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యేలా అన్ని గ్రూపులలోనూ ఫార్వర్డ్ చేయాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, తహశల్దార్ యుగ్వేరీదేవి, ఎంపిడిఓ సాయిమనోహర్ సర్పంచు అక్కెం కాశమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యను బట్టి పరిష్కారం చూపండి

**బత్తలపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** మండలకేంద్రంలో నిర్వహించే స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి అందే అర్జీలలోని సమస్యను బట్టి అధికారులు పరిష్కారాన్ని సాధ్యమైనంత త్వరగా చూపాలని తహశీల్దార్ యుగేశ్వరీదేవి అన్నారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంతో పాటు అన్ని సచివాలయాలలోనూ స్పందన కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ స్పందనలో 9ఫిర్యాదులు వచ్చాయన్నారు. వాటిలో భూసమస్యలపైన నాలుగు, పొజిషన్ సర్టిఫికెట్‌కు నాలుగు, బిసి కార్పొరేష్ నిధులపై టిడిపి నాయకులు ఒక ఫిర్యాదులు అందాయన్నారు. వీటిని త్వరగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సాయిమనోహర్, ఏపిఎం సుదర్శన్‌రాజు, ఏపిఓ ఆదెప్ప, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వరలక్ష్మి, మండల ఇంజనీర్ రమణయ్య, ట్రాన్స్‌కో ఏఈ శివయ్య, పశువైద్యాఇకారి గురునాధరెడ్డి తదితరులు హాజరయ్యారు.

## ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి.. రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి



సమావేశంలో మాట్లాడుతున్న గుండుమల

**అగళి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా ఇదేం ఖర్మరామన రాష్ట్రానికి అనే కార్యక్రమంచేపట్టారు. అందులో భాగంగా పుష్పాంచలి థియేటర్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి హాజరై ప్రసంగించారు. జగన్‌ప్రభుత్వం అధికారంచేపట్టినప్పుడు నుంచి అభివృద్ధి అన్నమాటే వినపడకుండా చేశారని, మూడున్నరేళ్ల పాలనలో మూడు తట్టెల మట్టినికూడా వీరు వేయలేదని అన్నారు. నిత్యావసర సరుకులను పెంచడం, ఆర్టీసి చార్జీలను తరచూ పెంచడంతోపాటు, గ్యాస్ ధరలను పెంచి ప్రజలనడ్డి విరుస్తున్నారని, కోట్లల్లో అప్పులు చేస్తున్నారు కానీ మండలంలో అభివృద్ధి కానరావడం లేదని వారు విమర్శించారు.అందుకే ఇదేం ఖర్మరా ఈ రాష్ట్రానికి అన్ననినాదంతో ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి వారి అభిప్రాయాలను సేకరించి రాష్ట్రపతి, గవర్నర్, ప్రధానికి ఈ విషయాన్ని తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ.. ఇదేం ఖర్మ అనే కార్యక్రమాన్ని ప్రజల్లోకి 100 శాతం తీసుకుపోవాలన్నారు. గుండుమల తిప్పేస్వామితో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, నాయకులు శివకుమార్, జయరామ్, తిప్పేస్వామి, మాజీ ఎంపిపి నరసింహప్ప, షౌకతలి, సర్పంచు నరసింహామూర్తి, ముకుందప్ప, రంగప్ప, సి.రంగప్ప నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా భక్త కనకదాస జయంత్సోవం



ఘనంగా భక్త కనకదాస జయంత్సోవం

**రొద్దం, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** కురుబల గురువు ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాస జయంతోత్సవాన్ని సోమవారం మండల పరిధిలోని చిన్న కోడిపల్లి గ్రామంలో కురుబ కులస్తులు, పెద్దలు ఘనంగా జరుపుకున్నారు. ఈ జయంతోత్సవానికి ముఖ్య అతిథులుగా పార్లమెంటు తెలుగు యువత అధ్యక్షులు ఇసి హరీష్, మండల ప్రధాన కార్యదర్శి మురళీలు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా భక్త కనదాస చిత్ర పటానికి పూజలు నిర్వహించారు.సాయంత్రం శ్రీ భక్త కనకదాస చిత్రపటాన్ని గ్రామ పూరవీధులుగా గుండా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. జయంతోత్సవాలలో పాల్గొన్న వారందరికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గ్రామస్తులు కరియప్ప, నంజుడప్ప, ప్రభాకర్, నరసింహా, హనుమంతరాయుడు, ప్రశాంత్, ఆదినారాయణ, నారాయణప్ప తదితరులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



వాల్మీకి విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

**మడకశిర డిసెంబర్ 05 ప్రభాతవార్త;** మండల పరిధిలోని గౌడనహళ్ళిలో వాల్మీకి జయంతి వేడుకలను సోమవారం వాల్మీకి కుటుంబసభ్యులు ఘనంగా జరుపుకొన్నారు. వాల్మీకి విగ్రహాన్ని పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి ఘనంగా పూజలను నిర్వహించారు. వాల్మీకి మహిళలందరు జ్యోతుల ఉత్సవాలను నిర్వహించి వాల్మీకి విగ్రహానికి జ్యోతుల హారతులనిచ్చారు. వాల్మీకి కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం వాల్మీకి చిత్రపటాన్ని ప్రత్యేకంగా అలంకరించి మేళతాళాలతో ముత్యాలపల్లకిలో గ్రామమంతా ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి నరసింహప్ప, హనుమంతరాయప్ప, నారాయణప్ప,రమేష్, హనుమంతరాయప్ప, నరసప్ప, అంజినప్ప,భీమప్ప తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య



వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన దృశ్యం

**గుత్తి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** మండలంలోని లచ్చానుపల్లి గ్రామానికి చెందిన కురబ చెన్నప్ప (38) అనే వ్యక్తి సోమవారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అప్పుల బాధ తాళలేక మనస్థాపంతో అతను ఈ అఘాయిత్యానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది. మృతునికి భార్య, ఇద్దరు సంతానం వున్నారు. ఈ సంఘటనపై ఎస్ఐ శ్రీనివాసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ముగిసిన సీల్డు కవర్ టెండర్ల దాఖలు గడువు..!

### - నేడు ఖరారు కానున్న ఎలక్ట్రికల్, ప్రజారోగ్య సామాగ్రి సరఫరా టెండర్లు



విలేఖరులతో మాట్లాడుతున్న పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్

**ఉరవకొండ, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** ఉరవకొండ పంచాయతీలోని 4 ప్రధాన కూడళ్లలో హైమాస్క్ లైట్ల ఏర్పాటుకు అవసరమైన సామాగ్రి, ప్రజారోగ్యానికి సంబంధించి బ్లీచింగ్ పౌడర్, ఫినాయిల్, పొడిసున్నం, మెలాధిన్, కింగ్ ఫాగ్ సరఫరా చేయడానికి నిర్వహించిన టెండర్లను బాక్సులు తెరిచి మంగళవారం ఖరారు చేయడం జరుగుతుందని మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ తెలిపారు. సోమవారం ఆయన తనను కలిసిన విలేఖరులతో మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు సీల్డ్ కవర్ టెండర్లు దాఖలుకు సమయం కేటాయించడం జరిగిందన్నారు. ఈక్రమంలోనే మంగళవారం టెండర్‌దారుల సమయంలో ఉదయం 11 గంటలకు టెండరు బాక్సులు తెరిచి సామాగ్రిని తక్కువ ధరకు సరఫరా చేసే సంస్థలు దాఖలు చేసిన టెండర్లను ఖరారు చేయడం జరుగుతుందని వివరించారు.

**దండోరా, కరపత్రాలు వేయించకుండా టెండర్లు ఎలా నిర్వహిస్తారు :** మేజర్ పంచాయతీ ఆధ్వర్యంలో పంచాయతీకు ప్రతిఫలమిచ్చే, ఇతరత్రా సామాగ్రి సరఫరాకు సంబంధించి ఏ టెండర్లు జరిగినా పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడంతోపాటు దండోరా వేయించి, కరపత్రాలు ముద్రించి విస్తృత ప్రచారం కల్పించడం ఆనవాయితీగా వస్తోందని అయితే ఎలక్ట్రికల్ సామాగ్రి సరఫరాకు సంబంధించి టెండర్ల ప్రక్రియ ఇందుకు భిన్నంగా ఎలా నిర్వహిస్తారని పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్ సాహెబ్‌ను వార్డు సభ్యుడు యం.రామాంజి నేయులు, టీడీపీ నాయకులు వడ్డే బాబు, రమేష్ ప్రశ్నించారు. సోమవారం వారు పంచాయతీ కార్యాలయంలో ఎలక్ట్రికల్ సామాగ్రికు సంబంధించి టెండర్ల నిర్వహణ విషయమై కార్యదర్శితో మాట్లాడారు. వార్డు సభ్యుడిగావున్న తనకు కూడా టెండర్ల గురించి కనీస సమాచారం ఇవ్వలేదని యం.రామాంజినేయులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ మాట్లాడుతూ టెండర్లు జరుగుతాయని ఒక దినపత్రికలో ప్రకటన ఇచ్చామని మనుముందు జరిగే టెండర్లకు ముందస్తు సమాచారం అందించి విస్తృత ప్రచారం కల్పిస్తామని సర్దిచెప్పారు.

## ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### - తేదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప



మాట్లాడుతున్న మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప

**గుడిబండ, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మద్దనకుంటప్ప ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి సంబంధించినటువంటి విధివిధానాలను చర్చించారు. తదనంతరం యూనిట్ ఇన్‌చార్జలను, బూత్‌ఇన్‌చార్జలను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలనుకోరారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు మద్దనకుంటప్ప, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, మాజీ ఆసుపత్రి కమిటీచైర్మన్ శివకుమార్, జిల్లా లింగాయత్ అధ్యక్షులు దుర్గేష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, క్లస్టర్ కోఆర్డినేటర్ లక్ష్మి నరసప్ప, భీమరాజు, సర్పంచులు, ఎక్స్ ఎంపిటిసిలు, ఎక్స్ సర్పంచులు, తెలుగు దేశం పార్టీ సీనియర్‌నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమతుల్యమైన పోషకయాజమాన్యం పాటించాలి



వక్తలు మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** పంట పొలాల్లో నేల సారాన్ని పరిరక్షించుకునేందుకు సమగ్రపోషక విధానాలను రైతులు పాటించాలని శాస్త్రవేత్తలు నటరాజ్, వెంకటరమణ, రాధాకుమారి, శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలోని కరిడికొండ ఆర్‌బికె కేంద్రంలో సోమవారం వ్యవసాయశాఖ ఎడిఎ నారాయణనాయక్ ఆధ్వర్యంలో ప్రపంచ నేల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి సారాన్ని కోల్పోకుండా బావితరాలకు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. సమతుల్యతమైన పోషక యాజమాన్యం, సాంప్రదాయపద్ధతులు, పశువుల ఎరువు, పచ్చిరొట్ట ఎరువులు వినియోగించాలన్నారు. నేల ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే రైతులు నిజమైన సాధికారత సాధిస్తారని వారు పేర్కొన్నారు. అనంతరం పలు అంశాలపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచు ఆనందరామ్, అజయ్, సాధిక్, ఎఓ ముస్తాక్‌అహమ్మద్, ఎఇఒ కృష్ణభగవాన్, పాల్గొన్నారు.

## ఎస్‌సి జాబితా సాధించడమే ఏకైక లక్ష్యం

### - రాష్ట్ర రజకసంఘాల ఫెడరేషన్ చైర్మన్ మీసాల రంగన్న



బహిరంగసభలో మాట్లాడుతున్న మీసాల రంగన్న

**గుంతకల్లు టౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** ఎస్‌సి జాబితా సాధించడమే ఏకైక లక్ష్యమని రాష్ట్ర రజక సంఘాల ఫెడరేషన్ చైర్మన్ మీసాల రంగన్న అన్నారు. రజకులకు ఆర్థికంగా, సామాజికంగా గుర్తింపులేదన్నారు. గ్రామాల్లో ఇప్పటికి బహిష్కరణకు గురవుతున్నారని పేర్కొన్నారు. రజక సంఘాల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక రాయల్ ఫంక్షన్‌హాల్‌లో బహిరంగసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 రాష్ట్రాల్లో రజకులను ఎస్‌సి జాబితాలో చేర్చారని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి స్పందించి వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 23 లక్షల ఓట్లు వున్న రజకులు ఒక్కరంటే ఒక్కరు చట్టసభలకు వెళ్లకపోవడం బాధాకరమన్నారు. 1985లో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు మాత్రమే స్పందించి అసెంబ్లీలో తీర్మానం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జనవరిలో అనంతపురంలో నిర్వహించే రజక బహిరంగసభకు లక్షాలాదిగా రజకులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘాల నాయకులు పెద్దన్న, నాగేశ్వరరావు, కంబన్న, లింగమయ్య, హనుమన్న, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోండి

### - రోటరీక్లబ్ ప్రతినిధులు

**ధర్మవరం, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** పట్టణంలోని కోట మున్సిపల్ పాఠశాలలో ఈ నెల 11వ తేదిన ఆదివారం ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రోటరీ క్లబ్ శంకరా కంటి ఆసుపత్రి బెంగుళూరు జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సహకారంతో ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణమూర్తి, రామకృష్ణ, కోశాధికారి జయసింహా, క్యాంపు చైర్మన్ నరేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం సాంస్కృతిక మండలిలో కంటి శిబిరానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో గట్టు హరినాథ్, సుదర్శన్‌గుప్తా, నాగభూషణ, సోలిగాల వెంకటేష్, సత్రశాల ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహాగర్జన వైసీపీ మరో నాటకం

### - ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్న వైసీపీ ప్రభుత్వం
### - చిత్తశుద్ధి ఉంటే కర్నూలు రాజధానిగాప్రకటించు
### - తేదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత



మాట్లాడుతున్న తేదేపా రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి సవిత

**పెనుకొండ, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** మహాగర్జన వైసీపీ మరో నాటకం అని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత అన్నారు. సోమవారం పట్టణంలోని సవిత కార్లాయంలో మాట్లాడారు. ఈ రోజు రాయలసీమ నిజంగా గరి ంచే స్థితిలో ఉందా..? న్యాయ రాజధానిగా కర్నూలుకు వస్తుందో రాదో ఆపరమాత్ముడికి కూడా ఈ అంతరంగం ఏమిటో తెలియదన్నారు. ఆచరణ సాధ్యంకాని దాన్ని వైసీపీనాయకులు ఊరిస్తూ రాయలసీమ ప్రజలకు ఆశపెడుతూ రాజకీయంచేస్తూ కాలం గడిపేస్తున్నారన్నారు. చిత్తూరుజిల్లాలో అమర్‌రాజా, కడపలో ఉక్కుపరిశ్రమ, అనంతపురంలో జాకీ, కియా అనుబంధ సంస్థలు వెళ్లపోయినందుకా సీమగర్జన..? అని ప్రశ్నించారు. తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగాపర్యటనలో భాగంగా లక్షలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి బ్రహ్మరథం పడుతున్నారని ఓర్వలేక గర్జన పేరుతో వైసీపీ నాయకులు నాటకాలు ఆడుతున్నారని ఆమె విమర్శించారు. నీకు నిజంగా రాయలసీమ వాసిగా రాయలసీమ మీద చిత్తశుద్ధి ఉంటే కర్నూలునే రాజధానిగా ప్రకటించొచ్చు కదా జగన్‌మోహన్‌రెడ్డి..ఎందుకు నీ దొంగ నాటకాలు అని మండి పడ్డారు. మీరు ఎన్ని గర్జనలు చేసినా 2024లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రొద్దం మాజీ మండల కన్వీనర్ చంద్రమౌళి, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, గుట్టూరు మాజీ సర్పంచు సూర్యానారాయణ, ఆడదాకులపల్లి మాజీ సర్పంచు ప్రసాద్, కురువాండ్లపల్లి మాజీ సర్పంచు సోమశేఖర్, త్రివేంద్రనాయుడు, మరువల్లి నరసింహులు, మాజీ వైస్ ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం, వాసుదేవరెడ్డి, గయప్ప నాయకులు, కార్యకర్తలుత దితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి నారాయణస్వామి చొరవతోనే పావగడ బిజెపిలో చీలికలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**పావగడ, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** చిత్రదుర్గం ఎంపి కేంద్ర మంత్రి నారాయణస్వామి చొరవతోనేపావగడ తాలూకాలో బిజెపి రెండు వర్గాలుగా చీలిపో వడానికి కారణమని బిజెపి అసమ్మతి నాయకులు ఆరోపించారు. సోమవారం పట్టణ సమీపంలో ఉన్న రిసార్ట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసమ్మతి బిజెపి నాయకులు జీటి గిరీస్, పురుషోత్తమరెడ్డి, ఉమేష్, సూర్యనారాయణలు కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. పావగడ తాలూకాలో బిజెపి అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు లేదని పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారికి పార్టీ సిద్ధాంతాలే తెలయని వారికి పదవులు కట్టబెట్టి పార్టీని అధోగతి పాలు చేస్తున్నారని విమర్శించారు. గత ఎ మ్మెల్యే ఎన్నికల్లో టికెట్ దక్కలేదన్న ఉద్దేశ్యంతో పార్టీకార్యాలయాన్ని ధ్వంసం చేసి పార్టీ అభ్యర్థికి కూడా వ్యతిరేకంగా పనిచేశారని విమర్శించారు. పార్టీ ఆకాంక్షలతో డబ్బులు వసూలు ఏసుకుని మున్సిపాలిటీలో ఖాతాలు చేయిస్తామని ప్రజలకు మోసం చేస్తున్నారని ఓ జిల్లాస్థాయి నాయకునిపై విమర్శలు గుప్పించారు. నామినీ కౌన్సిలర్ల నియామకంలోనూ స్థానిక కమిటీల నియామకంలోనూపార్టీ సేవ చేసిన వారిని విడిచి తాలూకాలోని అగ్రనాయకుల కొమ్ముకాసే వారికి పదవులు కట్టబెట్టారని విమర్శించారు. కారణంగా తమ పదవులకు రాజీనామాలు చేస్తున్నట్లుప్రకటించారు. ఈ సందర్భంగా అల్కుందరాజు, పూజారప్ప, రాజ్‌కుమార్, చైతన్య ప్రభు, మల్లికార్జున, సికెపురం తిప్పేస్వామి, రంగన్న, రాఘవేంద్ర పాల్గొన్నారు.

## సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్టుల నోటిఫికేషన్ రద్దుకు కలెక్టర్ హామీ

**శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 05, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ సమగ్రశిక్ష కార్యాలయం, శ్రీ సత్యసాయి జిల్లాలో ఖాళీగా ఉన్న సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ నోటిఫికేషన్‌లో పారదర్శకత లోపించిన విషయాన్ని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ దృష్టికి తీసుకెళ్ళగా ఆయన నోటిఫికేషన్ రద్దుకు హామీ ఇచ్చినట్లు శ్రీసత్యసాయి జిల్లా శాఖ వైఎస్‌ఆర్‌టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాడిశెట్టి శ్రీనివాసులు, పి.వి.రమణారెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సాధారణంగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరి వివరాలు మార్కులతో సహా ప్రకటించి ఇంటర్వ్యూకు పిలవడం ఆనవాయితీగా వస్తోందని, తద్విరుద్ధంగా వివరాలు గోప్యంగా ఉంచి ఇంటర్వ్యూకి కొద్ది మందిని మాత్రమే ఫోన్ ద్వారా పిలవడం, ఇదే జిల్లాలో అర్హులు ఉన్నప్పటికీ ఇతర జిల్లాల వాళ్ళను ఇంటర్వ్యూలకు పిలవడం, ఇంటర్వ్యూకు 1:2 కాకుండా అర్హులైన అందరికీ అవకాశం కల్పించాలని, ఫారిన్ సర్వీసు క్రింద 5 సంవత్సరాలు పని చేసి వారిని తిరిగి ఇంటర్వ్యూకు పిలవకూడదని, ఒక పోస్టుకు దరఖాస్తు చేసిన వారిని మరొక పోస్టుకు ఇంటర్వ్యూకు పిలవడం, తదితర లోపాలు ఉన్నందున నోటిఫికేషన్ రద్దు చేయవలసిందిగా కోరడం జరిగిందన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నోటిఫికేషన్ రద్దుకు హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సుదర్శన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంద్రప్రసాద్, రాష్ట్ర కౌన్సిలర్లు గంగాధర్ రెడ్డి, పాటిల్ రవీంద్రారెడ్డి, ఆంజనేయ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీని సాగనంపండి



ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు

**రామగిరి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** టీడీపీ చేపట్టిన ఇదేంఖర్మ మనరాష్ట్రానికి, రాప్తాడు నియోజకవర్గానికి కార్యక్రమాన్ని రామగిరిలో సోమవారం టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహజచారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు ఇంటింటికీతిరిగి ప్రభుత్వ పాలనపై అభిప్రాయ సేకరణ చేపట్టారు. వైసీపీ ప్రభుత్వ ంచేస్తున్న అన్యాయాన్ని ప్రజా వ్యతిరేక కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఒక్క అవకాశమంటూ అధికారంలోకి వచ్చి ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నారని, ఇంకా ఇప్పటికీ మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ప్రజలు ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను గురించి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశ్శారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బిసి సెల్ జిల్లాఅధ్యక్షులు రంగయ్య, మండల కన్వీనర్ సుధాకర్, మాజీ సర్పంచు శ్రీనివాసులు, బిసి సెల్ నాయకులు మురళీ, కేపిముత్యాలు, అక్కులప్ప, విశ్వనాథ్, నగేష్‌నాయుడు, ఆంజినేయులు, పేపర్ శీన,కమతం కిష్టప్ప, నాగేంద్ర, సుద్దకుంటపల్లి ఈశ్వరయ్య, తిరుపాలు చెన్నకేశవులు ఆదినారాయణ, గుర్రం శీనా, శివలింగమయ్య, లింగమయ్య పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**అగళి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** హనుమాన్ జయంతి వేడుకలు సోమవారం అగళి మండలంలో ఘనంగా జరిగాయి. మారుతినగర్‌లో దివంగత మాజీ ప్రధనోపాధ్యాయులు కెజిఎ గుప్తా కుమారుడు వెంకటేష్‌బాబు ఘనంగా పూజలు నిర్వహింపజేశారు. స్వామిని వివిధ రకాల పూలతో అలంకరింపజేశారు. పూజకు హాజరైన భక్తులకు, కళాశాల విద్యార్థులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశ్శారు. అదే విధంగా అగళి చెరువు కట్ట వద్ద ఉన్న ఆంజినేయస్వామిని వివిధ రకాల పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఉదయాన్నే పంచామృతాభిషేకం, కుంకుమార్చన, మహా మంగళ హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా అగళి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో స్వామికి పూజలు నిర్వహించి స్వామి ఆశీస్సులను పొందారు. అనంతరం ఆలయ మండలి వారు భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. అదే విధంగా రామాపురం ఆంజినేయస్వామి ఇరిగేపల్లి ఆంజినేయస్వామి, దేవరపల్లి ఆంజినేయస్వామి, రావుడి ఆంజినేయస్వాములను రంగురంగు పూలతో అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు.

## సంక్షేమ వసతి గృహాలలో సమస్యలు పరిష్కరించండి



నిరసన తెలుపుతున్న టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు దృశ్యం

**పుట్టపర్తి టౌన్, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** శ్రీసత్యసాయి జిల్లాలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు నిరసన తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు బైఠాయించి సమస్యలు వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గత 10 రోజులుగా పలు వసతి గృహాలను పరిశీలించడం జరిగిందన్నారు. పలుచోట్ల భోజన వసతి సౌకర్యాలు సరిగా లేవని, బాత్‌రూమ్‌లు సక్రమంగా లేవని, ఫ్యాన్‌లు సరిగ్గాలేవని, పలు చోట్ల ప్రహరీ గోడలు లేవన్నారు. మౌళిక సదుపాయాల కల్పనతో పాటు మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం పై సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం ఆర్‌డిఓ భాగ్యరేఖకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కురుబ జగదీష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజినేయులు, రాష్ట్ర కార్యదర్శి వినయ్‌బాబు, నియోజకవర్గ అధ్యక్షులుశ్రీనివాసులు, జిల్లా నాయకులు అభి, మురళీ, గణేష్ చౌదరి, మూర్తి, ప్రకాష్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## స్పందన ఫిర్యాదులను తక్షణం పరిష్కరించండి



అర్జీదారుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్

**పుట్టపర్తి, డిసెంబర్ 05, ప్రభాతవార్త :** స్పందన కార్యక్రమం ద్వారా వివిధ సమస్యలపై ప్రజల నుండే వచ్చే అర్జీల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని, తక్షణం సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ సంబంధింత అధికారులకు సూచించారు. సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన స్పందనలో వివిద సమస్యలపై 53 పిటీషన్లను ఎస్‌పి స్వయంగా స్వీకరించారు. ముఖ్యంగా రస్తా వివాదాలు, కుటుంబ కలహాలు, అదనపు కట్నం కోసం భర్త/అత్తారింటి వేధింపులు, ఉద్యోగమోసాలు, భూవివాదాలు, ఆర్థిక మోసాలు, సైబర్ నేరాలు, ఇలా తమకున్న సమస్యలను ఎస్‌పి ముందు స్వేచ్ఛగా విన్నవించారు. పోలీస్ పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కారం చూపాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పితో పాటు ఎస్‌బి డిఎస్‌పి ఉమ మహేశ్వర్ రెడ్డి, డిసిఆర్‌బి సిఐ సుబ్బారావు, ఆర్ఐ శ్రీశైలం రెడ్డి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో డిఇఓ కార్యాలయం ముట్టడి



ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

**కొత్తచెరువు, డిసెంబర్ 05, ప్రభాతవార్త :** యుటిఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ కార్యాలయంను ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగేంద్ర ఆధ్వర్యంలో ముట్టడించి ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి గౌరవాధ్యక్షులు కె.భూతన్న వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రమోషన్లు, మూడు నెలల క్రితం ఇచ్చి ఇంతవరకు పోస్టింగ్‌లు ఇవ్వలేదన్నారు. ప్రమోషన్ పొందిన వారికే పోస్టింగ్‌లు ఇవ్వకుండా క్రమబద్ధీకరణ పేరుతో కాలయాపన చేస్తున్నారని, దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే అర్హతలు లేని ఎస్‌జిటిలను స్కూల్ అసిస్టెంట్లుగా సర్దుబాటు చేయరాదని సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సర్దుబాటు ప్రక్రియను తీవ్రంగా వ్యతిరేకించడమేకాకుండా మిగతా సంఘాలను కలుపుకొని ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహఅధ్యక్షులు జి.హెచ్.బాబు, జిల్లా కోశాధికారులు నారాయణ స్వామి, జి.శ్రీనివాసులు, సి.తహీర్‌వలి, రాష్ట్ర కౌన్సిలర్ ఎం.వి.మారుతి శ్రీనివాస్, చంద్రశేఖర్, శివశంకర్, వివిద మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మీద ప్రజా వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తోంది

### - ధర్మవరంలో చేనేతల పరిస్థితి ఈ పాలనలో మరింత దిగజారిపోయింది
### - ఇదేం ఖర్మ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్

**ధర్మవరం, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** వైకాపా అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ధర్మవరం టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో జరుగుతున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో సోమవారం పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. ధర్మవరం పట్టణంలో గల 5, 6 వార్డులైన శారదానగర్, శవానగర్‌లో ఆయన స్థానిక టీడిపి నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా స్థానికంగా చేనేతలుఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారను. ఈసందర్భంగా చేతన్నల చేనేత బాధలను శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడున్నరేళ్ల వైసీపీ పాలనలో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని పరిటాల శ్రీరామ్ అన్నారు. వీటన్నింటి విషయంలో ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడం ఖాయమని అభిప్రాయ పడ్డారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్

05ATP05_05ATP05.qxd 05-12-2022 PM 11:59 Page 1



## గుడి నిర్మాణానికి విరాళం అందచేసిన ఎమ్మెల్యే


విరాళం అందచేస్తున్న ఎంపిపి తోట

కదిరి టౌన్, డిసెంబర్ 5, ప్రభాతవార్త : కదిరి మండలం ఎగువపల్లిలో నిర్వహించిన గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామస్తుల అభ్యర్థన మేరకు యల్లమ్మతల్లి గుడి నిర్మాణానికి విరాళం ఇమ్మని ఎమ్మెల్యే సిద్ధారెడ్డిని అడిగారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే సిద్ధారెడ్డి సోమవారం యల్లమ్మతల్లి గుడి నిర్మాణానికి రూ 50501 వేలను ఎంపిపి తోట అమర్నాథ్‌రెడ్డి, కన్వీనర్ ఓంప్రకాష్ ద్వారా ఆలయ కమిటీ సభ్యులకు అందచేశారు. ఇచ్చిన మాట మేరకు అమ్మవారి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే విరాళం అందచేసినందుకు ఎగువపల్లి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యే పేరు మీద పూజలు నిర్వహించారు. సర్పంచ్ ఈశ్వరయ్య, ఎంపిటిసి శివకుమార్, డీలర్ కుమార్, ఎస్టీ సెల్ క్రిష్ణానాయక్, శ్రీనివాసులు, సోమశేఖర్‌రెడ్డి, గంగాధర, టెంపుల్ డైరక్టర్ గరుడప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 5, ప్రభాతవార్త : మండల పరిధిలోని యం కొత్తపల్లి బండపై వెలసిన శ్రీధర్మశాస్త అయ్యప్పస్వామి ఆలయంలో గురుస్వామి పచ్చార్ల ఆంజనేయులునాయుడు నేతృత్వంలో ఎస్‌విఎస్ ట్రేడర్స్ ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పడిపూజా కార్యక్రమానికి మండల నలుమూలల నుంచి పెద్ద ఎత్తున అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు. ఆదివారం రాత్రి మొదలు సోమవారం తెల్లవారుజాము వరకూ అయ్యప్ప శరణుఘోషతో ఆప్రాంత మంతా మార్మోగింది. ఈ సందర్భంగా ఏవిఎస్ ట్రేడర్స్ సుదర్శన్‌రెడ్డి, అయ్యప్ప భక్తులు అయ్యప్ప ఆలయాన్ని, ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయకస్వామి, సుబ్రమణ్యంస్వాములను వివిధ పుష్పాలతో, మండపాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. అయ్యప్పస్వామికి అభిషేకాలు, 18 సోపానాలకు కర్పూరంతో, మహమంగళ హారతులతో నీరాజనాలు సమర్పించారు. అనంతరం భక్తలకు తీర్థప్రసాదాలను అందచేశారు. సోమవారం పంచాయితీ కార్యదర్శి రామలింగారెడ్డి 200 మంది అయ్యప్ప మాలధారులకు భిక్ష ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు తెలిపారు.

## సర్వే నెంబర్ 388లో పేదల ఇంటి పట్టాలు ఇవ్వాలి

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 5, ప్రభాతవార్త : ఓడీచెరువు రెవెన్యూ గ్రామ పరిధిలోని గ్రామ కంఠం భూమి సర్వే నెంబర్ 388-1లోని .96 సెంట్ల భూమిలో నిరుపేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని కోరుతూ గ్రేటర్ రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ పుట్టపర్తి డివిజన్ కార్యదర్శి మున్నా తహశీల్దార్ శ్రీధర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మున్నా మాట్లాడుతూ 1926లో బడా భూస్వాములకు గ్రామ కంఠం భూమిని కేటాయించారన్నారు. వాటిని రద్దు పరచి ఆ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ప్రభుత్వ కార్యాలయాలకు లేదా నిరుపేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆ స్థలాన్ని స్వాధీన పరచుని ఇంటి పట్టాలు ఇవ్వకపోతే పేదలతో కలిసి రిలే నిరాహార దీక్షలు చేస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో జిఆర్‌సిపి నాయకులు శివమ్మ, గౌస్‌పీర్, రామచంద్ర, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇదేంకర్మ కార్యక్రమం
### - తెలుగు యువత అధ్యక్షులు గుత్తా


గుత్తా ప్రసాద్ నాయుడు

నల్లచెరువు, డిసెంబర్ 5, ప్రభాతవార్త: మండల పరిధిలోని పి.కొత్తపల్లి, బాలేపల్లి తండాలో మంగళవారం ఇదేం కర్మ కార్యక్రమంను నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి కదిరి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ హాజర వడం జరుగుతుంది. ప్రతి ప్రతినిధులు, తెదేపా కుటుంభ సభ్యులు, నాయ కులు, కార్యకర్తలు హాజరై ఇదేం కర్మ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగు యువత అధ్యక్షులు గుత్తా ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## మృతుడి కుటుంభానికి ఆర్థికి సహాయం


శంకర్ మృత దేహానికి నివాళులు అర్పిస్తున్న వైసిపినాయకులు

నల్లచెరువు, డిసెంబర్ 5, ప్రభాతవార్త: మండల పరిధిలోని గాజేఖాన్‌పల్లిలో అనారోగ్యంతో బాధపడుతూ జల్లోల్ల సుధాకర్(48) మృతి చెందడం జరిగింది. కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ఆదేశాల మేరకు ఎంపిపి రమణారెడ్డి సూచనతో కోఆప్షన్ సభ్యురాలు భర్త బట్టి హైదర్‌వలి మృతుని కుటుంబానికి రూ. 5వేలు ఆర్థిక సహాయం అందిం చి,మృతి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బిసిస్టేట్ డైరెక్టర్ శంకర్, ఎంపిటిసి రఫీ, హనుమంతరెడ్డి, శంకర్,మధు, త్రిలోక్ పాల్గొన్నారు.

## విత్తన వేరుశనగ కాయలు పంపిణీ



వేరుశనగ కాయలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ పంచరత్నమ్మ, ఎంపిపి రమణారెడ్డి

నల్లచెరువు, డిసెంబర్ 5, ప్రభాతవార్త: మండల పరిధిలోని పి.కొత్తపల్లి, నల్లచెరువు రైతు భరోసా కేంద్రం నందు రబీ వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ఏఓ భారతి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపిపి రమణారెడ్డి, మేజర్ పంఛాయతీ సర్పంచ్ రత్నమ్మలు ముఖ్య అతిథులుగా పాల్గొని విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సీడితో రబీ సీజన్‌లో రాష్ట ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రైతాంగానికి అండగా నిలబడుతూ అనేక పథకాలు ప్రవేశపెట్టారని రైతులకు అందిస్తున్న విత్తన వేరుశనగ కాయలను 40 శాతం సబ్సీడితో రబీ సీజన్‌లో రైతులకు అందిస్తున్నారని, అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు వారి భూముల వివరాలు, మొబైల్ నెంబర్, కరెంట్ బిల్లు, వారికి సంబంధించిన రైతు భరోసా కేంద్రాలలో సంప్రదించాలని, ఒక బ్యాగ్ ధర రూ. 2574 రూపాయలు గాను సబ్సీడి రూ. 1029.60 రైతుల వాటాగా రూ. 1544.40 చెల్లించి వేరుశనగ కాయలు అందిస్తున్నారని తెలిపారు.

## నాడునేడు, మనబడి పాఠశాలలకు అభివృద్ధికి ఆటంకాలు


పాఠశాల అభివృద్ధి గురించి మాట్లాడుతున్న ఎంపిపి, ఎంఈఓ

నల్లచెరువు, డిసెంబర్ 5, ప్రభాతవార్త: మండల పరిధిలోని రెండో విడతలో మంజూరైన 25పాఠశాలలో కుమ్మర వాండ్లపల్లి, సానేవారిపల్లి ప్రాథమిక పాఠశాలలో పనులకు అడ్డంకులు వేయగా, స్థల దాతలు అయిన వారే తమ పాఠశాల అభివృద్ధి పనులు తమకే కాంట్రాక్ట్ పద్ధతి ద్వారా అప్పగించాంచాలని లేకుంటే తాము పాఠశాల అభివృద్ధి పనులను అడ్డుకుంటామని మొండిపడ్డారు. మండల విద్యాశాఖ అధికారి నాయక్, మండల ఎంపిపి రమణారెడ్డి, వైస్ ఎంపిపి నారాయణస్వామిని ఆ పాఠశాలకు గ్రామస్థులు పిలిపించారు. పాఠశాల అభివృద్ధి పనులు చేయడానికి గతంలో లాగా కాంట్రాక్ట్ పద్ధతి కాదు అని ఇప్పుడు పాఠశాల తల్లిదండ్రులు స్కూల్ కమిటీ చైర్మెన్ వారికి మాత్రమే పనులు జరిగే విధంగా ప్రభుత్వ పారదర్శకంగా ముందుకు వెళుతుందని, మీ పాఠశాల అభివృద్ధి నీ వల్లే ఆగిపోకూడదని, దాని వల్ల మీ గ్రామంలోని పిల్లలకే సౌకర్యంగా లేక నష్టం జరిగుతుందని నచ్చచెప్పడంతో అందరూ దానికి అంగీకరించి స్కూల్ అభివృద్ధి పనులు జరగడానికి ఒప్పుకున్నారు. పాఠశాల అభివృద్ధి పనులకు సహకరించిన గ్రామస్తులను అభినందించారు.

## వైసీపీ పాలనకు చరమగీతం పాడాలి
### - వైసీపీ రాక్షస పాలనతో విసిగి పోయిన జనం
### - ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె


సమస్యలను అడిగి తెలుసు కుంటున్న పల్లె రఘునాథరెడ్డి


ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి గోడ పత్రికలను విడుదల చేస్తున్న పల్లె

నల్లమాడ డిసెంబర్ 05 ప్రభాతవార్త, తెలుగుదేశం పార్టీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్లిందని, ప్రస్తుత వైకాపా పాలనలో రాష్ర ంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని, వైకాపా పాలనకు రానున్న సార్వత్రిక ఎన్నికలో చరమగీతం పాడాలని మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపు మేరకు సోమవారం మండలంలోని చారుపల్లి పంచాయితీలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, నిత్యవసరాల ధరల పెరుగుదల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ జగన్‌మోహర్‌రెడ్డి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని, దీంతో రాష్ట్రంలో సామాన్య ప్రజలు జీవన విధానం అస్థవ్యస్తంగా మారిందన్నారు. వైకాపా పాలన అంతం కావాంటే ప్రజల్లో చైతన్యం, తిరుగుబాటు రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని నడుపుతారని అందరూ అనుకుంటే అందుకు భిన్నంగా ఈ మూడున్నరేళ్ళలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి ఈ రాష్ట్రాన్ని నెట్టాడన్నారు. వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు పూర్తిగా విసిగిపో యారని 2024 ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. చంద్రబాబునా యుడు ముఖ్యమంత్రి అయితేనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని ప్రజలు కోరుకుంటున్నట్లు పల్లె రఘునాథరెడ్డి పేర్కొ న్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలపై దౌర్జన్యాలు, అక్రమాలు, భూ దందాలు పెరిగిపోయి ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి ప్రజావ్యతిరేక విధా నాలకు స్వస్తి పలకకపోతే టీడీపీ చూస్తూ ఊరుకునేది లేదని, తీవ్ర పరిణామాలు తప్పవని పాలకులకు హెచ్చరించారు. ప్రజల పక్షాన టీడీపీ ఎప్పుడు పోరాటాలు చేస్తుందని గుర్తుచే శారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని రాష్ట్రాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సాధికారక జిల్లా అధ్యక్షులు సామకోటి ఆదినారాయణ, అన్నం లక్ష్మనారాయణ, ప్రసాద్‌రెడ్డి, మదు సూదన్‌రెడ్డి, శ్రీరాములు, పాపారాయుడు, అబ్బాస్, నరసిహారెడ్డి, వేణుగోపాల్, సుధాకర్‌రెడ్డి, బుట్టినాగభూషణం, బాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీరాములు, బాబావలి,ఎల్‌వసి నరసింహులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అందరికి అందుబాటులో ఫైబర్ సిలిండర్
### - మార్కెట్‌లోకి ఇండియన్ ఫైబర్ సిలిండర్


ఫైబర్ సిలిండర్ ప్రారంభిస్తున్న దృశ్యం

ముదిగుబ్బ, డిసెంబర్ 5 ప్రభాతవార్త ప్రతి గ్యాస్ వినియోగదారునికి నూతనంగా కార్తికేయ ఏజెన్సీ అందిస్తున్న ఫైబర్ సిలిండర్లను సద్వినియోగం చేసుకోవా లని ఏజెన్సీ నిర్వాహకులు మల్లికా ర్జునరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఫైబర్ సిలిండర్లను సేల్స్ ఆఫీసర్ రవికుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏజెన్సీ నిర్వాహకులు మాట్లాడుతూ కార్తికేయ ఇండియన్ గ్యాస్ అందిస్తున్న 10 కిలోల ఫైబర్ సిలిండర్ కావాలనుకునే వారు 3,600 రూపాయలు చెల్లిస్తే కనెక్షన్ ఇస్తామన్నారు. అంతేకాకుండా పాత కనెక్షన్లు వున్న వారు ఆ డిపాజిట్‌ను కొనసాగిస్తూ మిగిలిన మొత్తాన్ని చెల్లిస్తే వారికి కూడా ఫైబర్ సిలిండర్లు ఇస్తామన్నారు. దీనివల్ల మహిళలకు ఈ ఫైబర్ సిలిండర్లు ఎంతో రక్షణగా వుంటాయన్నారు. ఈ ఫైబర్ సిలిండర్లు పేలడంగాని, లీక్ కావడం గాని వుండవన్నారు. ప్రస్తుతం కొన్ని సిలిండర్లు మాత్రమే వచ్చాయని అందులో సోమవారం రెండు సిలిండర్లను వినియోగదారులకు అందించడం జరిగిందన్నారు. కార్తికేయ ఏజెన్సీ ఆధ్వర్యంలో అందిస్తున్న ఈ ఫైబర్ సిలిండర్లను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఏజెన్సీ నిర్వాహకులు మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు.

## రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే రాయలసీమ గర్జన
### - వైకాపా నేతలు ఎన్ని సర్కస్ ఫీట్లు చేసినా ప్రజల తీర్పు టిడిపివైపే
### - రాయలసీమ అభివృద్ధిపై వైకాపా నేతలకు చిత్తశుద్ధి ఉందా ?
### - మీడియా సమావేశంలో ధ్వజమెత్తిన కందికుంట


మాట్లాడుతున్న కందికుంట

కదిరి, డిసెంబర్ 5, ప్రభాతవార్త : రాయలసీమ గర్జన పేరుతో వైకాపా నేతలు చేస్తున్న హడావుడి రాజకీయంగా ప్రజల్లో తమ ఉనికిని కాపాడుకోవడానికే ఇలాంటి రాక్షస ప్రయత్నాలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ధ్వజమెత్తారు. స్థానిక కందికుంట నివాసంలో సోమవారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ సీమవా సులైన దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రులు రాయలసీ మను ఏమేరకు అభివృద్ధి చేశారో సవినయంగా వివరించాలన్నారు. టిడిపి హయాంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హంద్రీ నీవా సుజలస్రవంతి, గాలేరు-నగరి తదితర ప్రాజెక్టులను రూపద్దిన ఘనత టిడిపికే దక్కింద న్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి హయంలో హంద్రీనీవాకు కృష్ణా మిగులు జలాల ద్వారా రాయలసీమ ప్రాంతాలకు పుష్కలంగా నీరు గాలేరు-నగరి ప్రాజెక్టులకు సైతం నీటిని విడుదల చేసి ఆ ప్రాంతాలను సస్యశ్యామలం చేశామన్నారు. నేటికి ఆప్రాంత రైతుల్లో వెలుగులు చిమ్ముతున్నాయంటే అందుకు కారణం చం ద్రబాబే అన్న సంగతి అందరూ తెలుసుకోవాలన్నారు. ముఖ్యంగా అనంతపురంలో కియా చిత్తూరులో హీరోహోండా మోటార్ సైకిళ్ల పరిశ్రమలు, కార్బన్ మొబైల్ వంటి పెద్ద పరిశ్రమలను తీసుకువచ్చి రాయలసీమ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకా శాలను టిడిపి హయాంలో చంద్రబాబు సారధ్యంలో నభూతో నభవి ష్యత్ అన్న చందాన జరిగాయని కందికుంట స్పష్టం చేశారు. వికేంద్రీకరణ పేరుతో, రాయలసీమ గర్జన పేరుతో వైకాపా నేతలు ఎని న సర్కస్ పీట్లు చేసి ప్రజలను మభ్యపెట్టినా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజా తీర్పు తెలుగుదేశంవైపే ఉన్నదన్న సంగతి గుర్తెరిగి మసలుకోవాలన్నారు. ముఖ్యంగా వికేంద్రీకరణ పేరుతో న్యాయ వ్యవస్థను ఒక చోట, రాజకీయ ఆర్థిక రాజధా నులు ఒక చోట, శాసన రాజధాని మరో చోట ఏర్పాటు చేస్తూ ప్రాంతాల వారిగా వైరి వైశమ్యాలకు చిచ్చుపెట్టే ప్రయత్నాలను ఇప్పటికైనా మానుకోకపోతే వైకాపాకు మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. సీమ గర్జన పేరుతో చేస్తున్న హడావుడి ఏమాత్రం హేతుబద్ధం కాదన్నారు. ఎవరిని ఉద్దరించడానికి, రాయలసీమ ప్రాంతాలకు ఏమి అభివృద్ధి చేసి ఈ ప్రాంత రైతులను నిరు ద్యోగ యువతీ యువకులను ఆదుకున్నారో ప్రజల మధ్యకు వచ్చి వివరిం చా ల్సిన అవసరం ఎంతైనా ఉందని కందికుంట డిమాండ్ చేశారు. ఈ సమా వేశంలో టిడిపి నాయకులు కొమ్మినేని గంగయ్యానాయుడు, మోపురిశెట్టి చంద్ర శేఖర్, సీనియర్ టిడిపి నాయకులు దాదెం శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిసి వర్గాలకు అన్యాయం చేసిన వైకాపా ప్రభుత్వం


తహశీల్దార్ కార్యలయం ముందు నిరసనలో టిడిపి శ్రేణులు

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 5, ప్రభాతవార్త : రాష్ట జనాభాలో 50 శాతంపైగా ఉన్న బిసివర్గాలకు వైకాపా ప్రభుత వ్ం అన్ని విధాలా అన్యాయం చేసినందని టిడిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఇదేం ఖర్మ- మనరాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద కన్వీనర్ జయచంద్ర ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టిఎన్‌టియుసి నిజాం, బిసి సెల్ రాష్ట ప్రధాన కార్యదర్శి అంజినప్ప, ప్రధాన కార్యదర్శి పీట్ల సుధకార్, ఎస్సీ సెల్ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు రామాంజినేయులు, నియోజకవర్గ బిసిసెల్ ప్రధాన కార్యదర్శి ఇడగొట్టు అంజినేయులు, తెలుగు రైతు మీడియా కోఆర్డినేటర్ ఆర్ఎంపి జాకీర్‌లు మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాల వైకాపా ప్రభుత్వ పాలనలో బిసి వర్గాలకు పట్టించుకునన్న పాపాన పోలేదన్నారు. చేశారన్నారు. బిసి కార్పోరే షన్లను ఆర్భాటంగా ఏర్పాటు చేశారేకాని వాటిని నిధులు ఇవ్వలేదన్నారు. అంతే కాక బిసి వర్గాలకు చెందిన కార్పోరేషన్ చైర్మెన్‌లు, డైరక్టర్‌లు ఉత్సవ విగ్రహంలా ఉన్నారే తప్ప చేసిన అభివృద్ధి ఎమిటో చూపాలని సూటిగా ప్రశ్నించారు.

## వైసిపి నాయకున్ని పరామర్శించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి


వైసిపి నాయకున్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త అనారోగ్యం కారణంగా అనంతపురంలోని పావని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యల్లనూరు మండలం వైసిపి నాయకుడు గడ్డంవారిపల్లి వెంకటరామిరెడ్డిని సోమవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

తాడిపత్రిరూరల్, డిసెంబర్ 5 ప్రభాతవార్త పట్టణ సమీపంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విజయలక్ష్మి తెలిపారు. కళాశాలలో బిఏ (హెచ్ఇపి), బికాం (జనరల్), బికాం (కంప్యూటర్ అప్లికేషన్), బిఎస్‌సి (బిజెడ్‌సి), బిఎస్‌సి (ఎంపిసి), బిఎస్‌సి (ఎంపిసిఎస్) కోర్సుల్లో అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసి అర్హత గల విద్యార్థినీ, విద్యార్థులు సంబంధిత సర్టిఫికెట్లతో కళాశాల కార్యాలయంలో అడ్మిషన్ పొందవచ్చన్నారు. ఈ నెల 5 నుండి 7వతేదీ వరకు రిజిస్ట్రేషన్ ఫీజు 400 రూపాయలు చెల్లించాల్సి వుంటుందన్నారు. అదేవిధంగా ఈ నెల 8 నుండి 9వతేదీ వరకు రిజిస్ట్రేషన్ ఫీజు అదనంగా 100 రూపాయలు చెల్లించాల్సి వుంటుందన్నారు. ఈ అవకాశాన్ని ఆసక్తిగల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## పెద్దపప్పూరులో జగనన్న కాలనీని గాలికి వదిలేశారు
### - మండల సమస్యలపై సిపిఐ, ఎంఆర్‌పిఎస్ ఆందోళన


తహశీల్దార్‌కు వినతిపత్రం అంద చేస్తున్న ఎంఆర్‌పిఎస్, సిపిఐ నాయకులు

పెద్దపప్పూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త రాష్ట్రంలో జగనన్న కాలనీలో తాగునీరు. విద్యుత్, రోడ్లు వంటి మౌళిక సదుపాయాలు కల్పించామని ప్రభుత్వం చెబుతున్నా పెద్దపప్పూరులో మాత్రం జగనన్న కాలనీని అధికారులు గాలికి వదిలే శారని సిపిఐ, ఎంఆర్‌పిఎస్ నాయ కులు అన్నారు. మండల కేంద్రం లోని తహశీల్దార్ కార్యాయలంలో మండలంలోని పలు సమస్యలపై సిపిఐ, ఎంఆర్‌పిఎస్ నాయకులు, కార్య కర్తలు సోమవారం ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని జగనన్న కాలనీలో వెంటనే తాగునీరు, విద్యుత్, సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే పెరిగిన ధరలను దృష్టిలో వుంచుకుని జగనన్న ఇంటి నిర్మాణాల కోసం ప్రతి లబ్దిదారునికి 5 లక్షల రూపాయలు కేటా యించాలన్నారు. అలాగే ఇంటి స్థలం కూడా రెండున్నర సెంట్లు ప్రతి లబ్దిదారునికి అందచేయాలని డిమాండ్ చేశారు. అలాగే 8 విడత భూపంపిణీలో మండలంలో తీవ్ర జాప్యం నెలకొం దని వెంటనే సర్వే చేపట్టి నిరుపేదలకు భూ పంపిణీ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యులు ఆదినారాయణ, సిపిఐ తాలూకా కార్యదర్శి పురుషోత్తం, మండల కార్యదర్శి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక టిప్పర్లు తిరగకూడదని రైతుల వినతి


తహశీల్దార్‌కు వినతిపత్రం అంద చేస్తున్న ఎంఆర్‌పిఎస్, సిపిఐ నాయకులు

యల్లనూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త మండలంలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన రైతులు సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవికి వినతిప్రతాన్ని అందచేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పంటలను సాగుచేసే భూమిలో టిప్పర్లు తిరుగుతూ సాగు భూమిలో పంటలు పండకుండా పోతున్నాయని మా భూములకు నష్టపరిహారం ఇప్పించాలని రైతులు కోరారు. తహశీల్దార్ మాట్లాడుతూ మీ భూముల దగ్గరకు వచ్చి సమస్యను పరిష్కరి స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు రామచంద్రారెడ్డి, రామలింగేశ్వరరెడ్డి, సరస్వతి, జ్యోతి, లక్ష్మినారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## విద్య అత్యంత శక్తివంతమైన ఆయుధం


వాహనాలను ప్రారంభిస్తున్న దృశ్యం

యాడికి, డిసెంబర్ 5 ప్రభాతవార్త విద్య అత్యంత శక్తివంతమైన ఆయుధమని దొంగలు దోచుకోని సొమ్ము విజ్ఞానమని అందుకోసం ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందిస్తూనే వుంటారని అందులో భాగంగానే సాగర్ సిమెంట్స్ యాజమాన్యం విద్యార్థుల సౌకర్యార్థం రెండు తుఫాన్ వాహనాలను కేటాయించడం గర్వించతగ్గ విషయమని యూనిట్ అధికారి పాండురంగారెడ్డి తెలిపారు. సోమవారం కుందన కోట, బోయరెడ్డి పల్లి, చింతలాయపల్లి గ్రామాల విద్యార్థుల విద్యాభ్యాసం కొరకు యాడికి తదితర గ్రామాలకు వెళ్లాల్సిన పరిస్థితి. విద్యార్థులు నానా అవస్తలు పడుతూ మండల కేంద్రానికి ఇతర ప్రాంతాలకు విద్యాభ్యాసం కొరకు వెళుతుండడం గమనించిన సాగర్ సిమెంట్స్ యాజమాన్యం వెంటనే స్పందించి వారి సౌకర్యార్థం వారి ప్రయాణానికి అవసరమైన రెండు తుఫాన్ వాహ నాలను ఉచితంగా కేవలం విద్య కొరకు కేటాయించామని విద్య అనేది అజ్ఞా నపు చీకటి నుండి జ్ఞానవంతమైన వెలుగు కిరణాల వైపు పయనించేలా చేస్తుందని డిజిఎం హెచ్ఆర్ నాగేశ్వరరావు అన్నారు. ఈ కార క్రమంలో కంపెనీ అధికా రులు శ్రీమన్నారాయణ, వలి సర్పంచు సావిత్రమ్మ, రాముడు, రఘునాథరెడ్డి, రామదాసు, వెంకటరెడ్డి, రాజశేఖర్, గ్రామ ప్రజలు, యాజమాన్యం పాల్గొన్నారు.

## జగనన్న ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలి


వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ నాయకులు

పుట్లూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త జగనన్న ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఉచితంగా మంజూరు చేయాలని కోరుతూ సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ సుమతికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పెద్ది రాజు, డిహెచ్‌పిఎస్ మండల కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ జగనన న ఇళ్ల పథకం పేరుతో గ్రామాల్లో ఒకటిన్నర సెంటు, పట్టణాల్లో ఒక సెంటు స్థలం మాత్రమే చెల్లించి పక్కా గృహాలు నిర్మించి పేదలకు అందచేస్తామని తెలియ చేసి ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇంటి నిర్మాణానికి లక్ష 80 వేల రూపాయలు మాత్రమే ప్రభుత్వం మంజూరు చేస్తోందని ఈ డబ్బు ఇంటి నిర్మాణానికి ఏమాత్రం సరిపోదని ఇళ్లు నిర్మించుకోడానికి ప్రజలు ముందుకు రావడంలేదన్నారు. కనీసం ఒక్కొక్క ఇంటికి 5 లక్షల రూపాయలు ఉచితంగా మంజూరు చేయాలన్నారు. జగనన్న నివాసాలకు తాగునీరు. మురు గునీటి కాలువలు, విద్యుత్ సౌకర్యం , రోడ్లు, చెత్త తరలింపు, తదితర మౌళిక సదుపాయాలు కల్పించాలని వారు తెలియచేశారు. ఈ కార్య క్రమంలో డిహెచ్ పిఎస్ మండల అధ్యక్షులు పెద్దన్న, శివ, దావీద్, వెంకటరాముడు, ఆది, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## వేతనాల పెంపుపై సిఎం చిత్రపటానికి పాలాభిషేకం


పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

యాడికి, డిసెంబర్ 5 ప్రభాతవార్త ఎపిఎస్‌బిసిఎల్ సంస్థ ఉద్యోగులకు వేతనాలు పెంపు పట్ల ఉద్యోగులు హర్షం వ్య క్తం చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి ఉద్యోగులు సోమవారం పాలాభిషేకం చేశారు. సేల్స్ మా న్‌లకు 15 వేల నుండి 18 వేలు, సూపర్‌వైజర్‌లకు 17,500 నుండి 21 వేల రూపాయలకు వేతనాలు పెంపుపై యాడికి, రాయలచెరువులోని ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రఘునందరెడ్డి, బిందుసాగర్, రాజశేఖర్, గంగాధర్, నరసింహరాజు, పెద్దిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుస్టేషన్‌లో వాహనాల వేలం

యాడికి, డిసెంబర్ 5 ప్రభాతవార్త మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్ ఆవరణలో సోమవారం పోలీసు ప్రత్యేక అధికారి ధనుంజయ ఆధ్వర్యంలో వాహనాల వేలం నిర్వహించారు. ఇందులో మొత్తం 32 వాహనాలకు వేలం నిర్వహించారు. ఇందులో 46 మంది పాల్గొనగా ఒక్కొక్కరు 3 వేల రూపాయల దరావత్తు చెల్లించి పాల్గొ న్నారు. వాహనాల వేలం అనంతరం జిఎస్‌టి బిల్లు అదన మని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ రామకృష్ణ, ఎస్ఐ వెంకటేశ్వరు పాల్గొ న్నారు.

## 8 నుండి ప్రజాప్రతినిధులు, అధికారులకు శిక్షణా తరగతులు

యాడికి, డిసెంబర్ 5 ప్రభాతవార్త మండలంలోని గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ నెల 8 నుండి 14వతేదీ వరకు ప్రజాప్రతినిధులు, అధికారులకు ప్రత్యేక ఉన్నతాధికారులతో స్థానిక ఎంపిడిఓ సమావేశపు భవనంలో శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు సోమవారం ఎంపిడిఓ వెంకటేష్ తెలిపారు. ఈ నెల 8 నుండి మండల స్థాయి అధికారులు, ఎంపిటిసిలు, జెడ్‌పిటిసి, 9న పంచాయతీ కార్యదర్శులు, సర్పం చులు, డిజిటల్ సహాయకులు, 12న వెల్ఫేర్ విద్యా సహాయకులు, ఇంజ నీరింగ్ సహాయకులు, ఉపాధి హామి క్షేత్రసహాయకులు, 13న గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, సహాయకులు, వెలుగు సిసిలు, 14న ఎఎన్ఎంలు, మహిళా పోలీసులు, వ్యవసాయ, ఉద్యానవన సహాయకులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఎంపిడిఓ తెలిపారు.

## ఘనంగా హనుమద్‌జయంతి వేడుకలు


ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించిన దృశ్యం

యల్లనూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త మండలంలోని చిలమకూరు గ్రామం లో వెలసిన శ్రీఆంజనేయస్వామి ఆలయంలో హనుమద్‌జయంతి వేడు కలను సోమవారం ఘనంగా నిర్వహిం చారు. ఇందులో భాగంగా బాలాంజి నేయస్వామి, సర్పంచు పెద్దనాగరాజు, గ్రామస్తుల ఆధ్వర్యంలో వేడుకలు వైభవంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, ఆకుపూజలు, హోమాలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహి ంచారు. స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు, మండలాలు, జిల్లాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామి వారిని దర్శించు కున్నారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పా టు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, రాత్రి ఏర్పాటు చేసిన పంచమాంకములు నాటకం హాజరైన భక్తులకు ఆకట్టు కున్నాయి. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా రూరల్ సిఐ వేణుగోపాల్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అండర్-19 టెన్నికాయిట్ రాష్ట్రస్థాయి పోటీలకు ఇద్దరు విద్యార్థుల ఎంపిక


రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

పుట్లూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త ఈ నెల 3వతేదీ కళ్యాణదుర్గంలో జరిగిన జిల్లా స్థాయి టెన్నికాయిట్ పోటీల్లో పుట్లూరు మోడల్‌స్కూల్‌కు చెందిన మానస, ఎస్తేరు అనే ఇరు వురు విద్యార్థులు ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ఆస్మాసయోద, పిడి పవన్‌కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు. ఎంపికైన విద్యార్థులు తూర్పుగోదావరి జిల్లాలో జరిగే పోటీల్లో పాల్గొననున్నారు.

## అర్హులైన పేదలందరికి ఇళ్లు మంజూరు చేయాలి


వినతిపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

పుట్లూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త మండలంలో అర్హులైన పేదలందరికి ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ బిజెపి ఆధ్వర్యంలో సోమవారం ఎంపిడిఓ యోగానందరెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ, హౌసింగ్ ఎఇ మాట్లాడుతూ అర్హు లైన వారు గ్రామ సచివాలయంలో భార్యాభర్త ఆధార్‌కార్డు, కొత్త రేషన్‌కార్డు, బ్యాంకుఖాతా జిరాక్స్ కాపీలను అసిస్టెంట్ ఇంజనీరింగ్, కంప్యూటర్ ఆపరేటర్ వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. రెండవ ఫేజ్‌లో వీలైన ంత వరకు మండలానికి ఇళ్లు మంజూరు చేయించుకుని అర్హులైన పేదలందరికి లబ్ది చేకూర్చాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పుట్లూరు మండల అధ్యక్షులు కుందు శ్రీనివాసులరెడ్డి, ఒబిసి మోర్చా మండల అధ్యక్షులు రాగేని రామాంజియాదవ్, కిసాన్‌మోర్చా ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి దబ్బర వెంకటస్వామి నాయు డు, ఎస్‌సి మోర్చా మండల అధ్యక్షులు రామ్మోహన్, ఇళ్లులేని పేదలు పాల్గొన్నారు.

## బిసిల అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం
### - బిసి సబ్‌ప్లాన్ నిధులను పునఃప్రారంభించాలని తహశీల్దార్‌కు వినతి

అమడగూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం బిసిల అభివృద్ధిని విస్మరించినందుకు నిరసనగా సోమవారం తేదేపా బిసిల ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తేదేపా బిసి సెల్ నాయకులు తిరుపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో 65 శాతం పైగా వున్న బిసిలను ప్రభుత్వం వారి హక్కులను నీరు గార్చిందని అలాగే గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో బిసి సబ్‌ప్లాన్, బిసి కార్పోరేషన్ ద్వారా బిసిలకు సబ్సిడీతో రుణాలు మంజూరు చేసేవారని అయితే ఈ ప్రభుత్వం వచ్చాక పూర్తిగా వాటిని రద్దు చేసి బిసిల పొట్టకొట్టిందని ఆయన విమర్శించారు. బిసిలను రాజకీయంగా, ఆర్థికంగా పూర్తిగా దెబ్బతీసి వారి అభివృద్ధికి కుంటుపడే విధంగా ప్రభుత్వం ప్రయత్ని స్తోంద న్నారు. విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో కూడా బిసిలు తీవ్రంగా నష్టపో యారన్నారు. బిసి సబ్ప్లై నిధులను పురోగాభివృద్ధి కోసం జనాభా దామాస ప్రకారం 56 బిసిల కార్పోరే షన్‌లకు నిధులు కుటాయించాలని డిమాండ్ చేశారు. బిసిల పొట్ట కొడుతున్న బిజి నెంబర్ 2017ను రద్దు చేసి బిసి కార్పోరేషన్లను, బిసిలకు విదేశీవిద్య, చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు చేసే వారి అభివృద్ధికి పాటుపడాలని కోరారు. లేనిపక్షంలో బిసి కులాల ఏకమై ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి బిసిల హక్కులను కాపాడుకుంటామని ఆయన పేర్కొన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులురెడ్డికి అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల బిసి సెల్ నాయకులు, మండల ప్రధాన కార్యదర్శి రమణ, రామచంద్ర, కిష్టప్ప, స్టూడియో మూర్తి, శ్రీనివాసులు, శీన, వెంకటేష్, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## వింత వ్యాధితో పాడిఆవు మృతి

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 5, ప్రభాతవార్త : మండల పరిధిలోని మారేవాండ్లపల్లిలో సోమవారంవింత వ్యాధితో పాడి ఆవు మృతిచెందినట్లు రైతు రమణారెడ్డి వాపోయాడు. గత వారం రోజులుగా ఆవుకు శరీరంపై బొబ్బలు రావడంతో వెటర్నరీ డాక్టర్‌కు తెలియ చేసి వైద్యం చికిత్సలు చేయించానన్నారు. దాదాపు రూ 15 వేల వరకూ మందులకు ఖర్చు చేసినా వ్యాధి తగ్గకపోవడంతో ఈ ఉదయం మృతి చెందిందన్నారు. దీంతో దాదాపు రూ 45వేలకు వరకూ నష్టం వాటిల్లిందన్నారు.

